క్లుప్తంగా

ఘనంగా అన్నమయ్య జయంతి



అన్నమయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తెలుగు పద కవితా పితామహుడు అన్నమయ్య జయంతి, బుద్ధ పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి యూసుఫ్, సూరిబాబు, సభ్యులు సత్యనారాయణ, చిత్రం విశ్వనాథం, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తక్కెళ్లపల్లి నాగార్జున, ఉపాధ్యాయులు యాదగిరి, నగేష్, నాగమణి, బాలు ఉన్నారు.

ప్రథమ చికిత్సపై అవగాహన



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్

కోదాడరూరల్ : ప్రాథమిక చికిత్సపై విద్యార్థులు కనీస అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ అభిరామ్ అన్నారు. సోమవారం కోదాడలోని బాలుర హైస్కూల్‌లో జన విజ్ఞాన వేదిక, తెలంగాణ రైజింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించి విద్యార్థులకు సీపీఆర్(కార్డియో పల్మనరీ రిసార్ట్ స్టేషన్) చేసే విధానంపై అవగాహన కల్పించారు. వారితో స్వయంగా సీపీఆర్ చేయించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎండి.సలీంషరీఫ్, క్యాంపువేదిక కోఆర్డినేటర్ జాఫర్, చందా శ్రీనివాసరావు, బడుగుల సైదులు, ఖాజావియా, రామకృష్ణ, కృష్ణమూర్తి ఉన్నారు.

కనుల పండువగా లక్ష్మీతిరుపతమ్మ కల్యాణం



హుజూర్‌నగర్‌లో కల్యాణంలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని దద్దనాల చెరువులో గోపయ్య–శ్రీలక్ష్మీ తిరుపతమ్మ వారి కల్యాణ మహోత్సవాన్ని సోమవారం కనుల పండుగగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను వైభవంగా ఊరేగించారు. వెయ్యి మంది భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పూజారులు గోపి, ఎ.సందీప్, కమిటీ సభ్యులు చావ ప్రసాద్, జక్కుల శంబయ్య, తండు ప్రసాద్, తండు హరికృష్ణ, జక్కుల లింగయ్య, రాజమల్లు, తండు శీను, ఎ.వెంకటప్పయ్య, మల్లయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నారసింహుడి కల్యాణం

గరిడేపల్లి: మండలంలోని కల్మలచెరువు గ్రామంలో సోమవారం శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

నర్సుల దినోత్సవం



హెడ్‌నర్సు సునీతను సన్మానిస్తున్న సిబ్బంది

నడిగూడెం : నైటింగేల్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. మెడికల్ అధికారి డాక్టర్ ఫన్నీశ్వరి, హెడ్ నర్స్ సునీతలతోపాటు నర్సులను తోటి సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సులు ఎం.విజయ, జి.విజయ, కె.భరత్‌రెడ్డి, హరి, వసంత పాల్గొన్నారు.

తాటిచెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

మోతె: తాటిచెట్లు నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. సోమవారం మోతె మండలం రావిపహాడ్ గ్రామంలో గట్ల మీద నరికిన తాటిచెట్లను కల్లు గీత కార్మిక సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లు అయ్యే 15 తాటిచెట్లను భూమి యజమాని సంద్ర వెంకన్న నకిరివేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దీంతోపాటు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ఎక్కువ కావడంతో ఈత చెట్లు సైతం తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికులు తాటి, ఈత చెట్లను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారని వాటిని నరకకుండా రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి బట్టిపల్లి నాగ మల్లయ్య, సొసైటీ అధ్యక్షుడు సోమగాని మల్లయ్య, బాల లింగయ్య, పోలంపల్లి వెంకన్న, గోదల నారాయణ, అనంతుల లింగయ్య పాల్గొన్నారు.

నిరుపయోగంగా క్రీడా మైదానాలు

- ఎక్కడా కనిపించని వసతులు
- నిర్వహణ మరిచిన అధికారులు
- అంతటా పిచ్చిమొక్కలే దర్శనం
- క్రీడలపై ఆసక్తి చూపని గ్రామీణ యువత

మోతె: గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం మోతె మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నేడు అలంకార ప్రాయంగా మారాయి. రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణాల్లో కనీ వసతులు కల్పించలేదు. పైగా వీటి నిర్వహణను అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం ఎక్కడికక్కడ కంపచెట్లు, పిచ్చిమొక్కలు దర్శనమిస్తున్నాయి. ఫలితంగా ఈ వేసవి కాలంలోనైనా పిల్లలు ఆటలాడుకునేందుకు మైదానాలు అనువుగా లేకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. అయితే గతంలో క్రీడాప్రాంగణాల్లో సౌకర్యాల కల్పనకు వివిధ పనులు చేపట్టినా అసంపూర్తిగాఏ మిగిలిపోయాయి. దీంతో ఎక్కడా సౌకర్యాలు కానరాని పరిస్థితి నెలకొనడంతోపాటు ప్రాంగణాలు ఆనవాళ్లు కోల్పోతున్నాయి. క్రీడా స్థలాలకు కేటాయించిన భూములు పెంట దిబ్బలతో నిండిపోతున్నాయి. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలు కూడా నిరుపయోగంగా ఉన్నాయి.



బుర్కచర్ల గ్రామంలో వసతులు లేక నిరుపయోగంగా ఉన్న క్రీడా మైదానం

అసంపూర్తి నిర్మాణాలు.. అరకొర వసతులు

క్రీడా ప్రాంగాణాల్లో క్రీడాకారులు ఆడుకునేందుకు అనువుగా ఉండేలా ప్రభుత్వం పలు వసతులతో కూడిన నిర్మాణాలు చేపట్టేలా ఆదేశాలు ఇచ్చింది. అందులో భాగంగానే స్వాగత బోర్డు, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ కోర్టులు, లాంగ్‌జంప్‌తోపాటు పలు ఆటలు ఆడుకునే విధంగా అన్ని వసతులు కల్పించాల్సి ఉంది. దీంతో పాటు వాకింగ్ ట్రాక్, వ్యాయామం చేసుకునేందుకు కూడా సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. కానీ, చాలా చోట్ల అసంపూర్తి నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి. మరికొన్ని చోట్ల అరకొర వసతుల కారణంగా నిరుపయోగంగా మారాయి. క్షేత్ర స్థాయిలో ఎక్కడా ఇవేవీ కనిపించడం లేదు. ఆరంభంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటులో పాలకులు ఆరంభశూరత్వమే తప్ప వసతులు కల్పించలేదని గ్రామీణ యువత ఆరోపిస్తోంది. మళ్లీ వీటివైపు అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకురావాలని గ్రామీణ క్రీడాకారులు, యువకులు కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లో క్రీడా వస్తువులు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలి. అప్పుడే క్రీడా ప్రాంగణాల్లో ఆటలు ఆడుకునేందుకు వీలుగా ఉంటాయి. యువత, విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. సౌకర్యాలు కల్పించి, వినియోగంలోకి తెచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

– మల్లేశ్వరి పీడీ, జెడ్పీహెచ్ఎస్ సిరికొండ

వినియోగంలోకి తెస్తాం..



గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణాలు పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేలా చర్యలు చేపడుతున్నాం. పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తాం. యువత, విద్యార్థులు క్రీడలు ఆడుకునేందుకు క్రీడా ప్రాంగణాలు సిద్ధం చేస్తాం.

– టి.అంజనేయులు, ఎంపీడీఓ మోతె

పేదల అభ్యున్నతికి కృషి చేసిన ధీరవనిత కన్నమ్మ

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

హుజూర్‌నగర్ : పేద ప్రజల అభ్యున్నతికి, మహిళల హక్కుల సాధనకు కృషి చేసిన ధీరవనిత, కమ్యూనిస్టు నాయకురాలు పశ్య కన్నమ్మ అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కొనియాడారు. సోమవారం హుజూర్‌నగర్‌లో స్వాతంత్ర్య సమర యోధురాలు, తెలంగాణ సాయుధ రైతాంగ వీరనారి పశ్య కన్నమ్మ సంతాప సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ప్రెస్‌అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నారాయణ మాట్లాడుతూ ఎవరినైనా లెక్క చేయని మనస్తత్వం, నిర్బంధాలకు భయపడని వ్యక్తిత్వం, పోరాట నేపథ్యం కన్నమ్మ సొంతమన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించేంతవరకు క్షేత్రస్థాయి నుంచి వెనకడుగు వేయకుండా విశ్రమించకుండా ఉద్యమించిన నాయకురాలని పేర్కొన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం తుది వరకు కమ్యూనిస్టుగా జీవించి సమ సమాజ స్థాపనలో అమరులయ్యారని కొనియాడారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేంతవరకు విశ్రమించని నాయకురాలు పశ్య కన్నమ్మ అని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ, అక్కినేని వనజ, భావం హేమంత రావు, మహిళా సమాఖ్య జాతీయ కార్యదర్శి రజని, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, రైతాంగ పోరాట నాయకుడు దొడ్డ నారాయణ రావు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హేమంతరావు, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, గంగాభవాని, నాయకులు యల్లావుల రాములు, గుండు వెంకటేశ్వర్లు, ప్రేమ్ పావని, అమీనా, సదాలక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు.



కన్నమ్మ సంతాప సభలో మౌనం పాటిస్తున్న నారాయణ, సీపీఐ నాయకులు

ముగిసిన రెవెన్యూ సదస్సులు

గరిడేపల్లి: మండల వ్యాప్తంగా నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులు సోమవారంతో ముగిసినట్లు హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లాలో గరిడేపల్లి మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులకు నెల రోజుల్లోగా పరిష్కారం చూపనున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సులో తహసీల్దార్ బండ కవిత, ఆర్ఐ ప్రవీణ్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసులు

మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

కోదాడరూరల్ : మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ కోటగిరి వెంకటనారాయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ రమాదేవికి వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. సమాన పనికి సమాన వేతానాన్ని చెల్లించాలని, కార్మికులలందరికీ నెలకు రూ.26వేల వేతనాన్ని అమలు చేయాలన్నారు. చనిపోయిన కార్మికులకు స్థానంలో వారి కుటుంబ సభ్యులనే నియమించాలని, అర్హులైన కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మిట్టగణుపుల ముత్యాలు, నాగేశ్వరరావు, నాగమణి, ధనమ్మ, గోపి, రామారావు, లక్ష్మణ్, హరిప్రసాద్, వెంకటేశ్వర్లు, లింగమ్మ, బాబురావు తదితరులు ఉన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

కోదాడరూరల్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఈ నెల 20 దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకట్‌రెడ్డి కోరారు. సోమవారం కోదాడ మండలం దోరకుంటలో నిర్వహించిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రం రద్దు చేసి ఉరితాళ్ల లాంటి నాలుగులేబర్ కోడ్‌లను తీసుకొచ్చేకుట్ర చేస్తుందని విమర్శించారు. కూలీలకు కనీస వేతనంగా రోజుకు రూ.600 చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఎస్‌కె.సైదా, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకట్‌రెడ్డి, మిట్టగణుపుల ముత్యాలు, అలసగాని బ్రహ్మయ్య, నారాయణ, వెంకటయ్య, శ్రీను ఉన్నారు.

సమ్మెకు తరలిరావాలి

గరిడేపల్లి: ఈ నెల 20న దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌కు అన్నివర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ అన్నారు. సోమవారం గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ హుజూర్‌నగర్ డివిజన్ ప్రజాసంఘాల సమావేశం నాగన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమావేశంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి వి.నరసింహారావు, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి, శ్రీను, నాగయ్య, మేకల కనకారావు, అంజయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కోదాడరూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న దండా వెంకట్‌రెడ్డి

మురళీనాయక్‌కు నివాళి



పాకిస్తాన్ సైనికుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత వీర జవాన్ మురళీనాయక్ చిత్రపటానికి సోమవారం రాత్రి మఠంపల్లి మండలం లాలీతండాలో కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తున్న గిరిజన యువకులు – మఠంపల్లి

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామంలోని 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలో గల 11కేవీ దిర్శించర్ల ఫీడర్ కింద ట్రికటింగ్ పనులు జరుగుతున్నందున మంగళవారం ఉదయం 7గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో మండల ఇన్‌చార్జి ఏఈ పందిరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు, రైతులు గమనించి తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

అందాల పోటీలను నిలిపివేయాలి

కోదాడరూరల్ : హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ప్రపంచ అందాల పోటీలను వెంటనే నిలిపివేయాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ పట్టణంలోని లాల్‌బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తిచేయాలి

చిలుకూరు: అంగన్‌వాడీ భవనాల మరమ్మతు పనులు త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీఓ గిరిబాబు అన్నారు. సోమవారం చిలుకూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. పనులను నాణ్యతగా చేపట్టాలన్నారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి షరీపుద్దీన్, బిల్ కలెక్టర్ ధర్మయ్యగౌడ్, సిబ్బంది ఉన్నారు.

గడ్డివాము దగ్ధం

చిలుకూరు: వరి గడ్డివాము దగ్ధమైన ఘటన సోమవారం చిలుకూరులో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మంకెన వెంకయ్యకు చెందిన వరిగడ్డివాముకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని 400 మోపుల గడ్డి దగ్ధమైంది. గమనించిన రైతు ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయడంతో సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు. అప్పటికే గడ్డి మొత్తం కాలిబూడిదైంది. దీంతో రూ.50 వేల నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపారు.

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి



కానిస్టేబుల్ రాంబాబు కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎస్పీ నరసింహ

- ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేటటౌన్ : పోలీస్ సిబ్బంది, కుటుంబాల సంక్షేమానికి పోలీస్ శాఖ నిరంతరం కృషిచేస్తోందని ఎస్పీ కె.నరసింహ అన్నారు. కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న మునగాలకు చెందిన కానిస్టేబుల్ రాంబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా పోలీస్ చేయూత పథకం ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం రూ.2లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాంబాబు కుటుంబాన్ని పోలీస్‌శాఖ అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణరావు, పోలీస్ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచందర్‌గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం..

బాధితులకు అండగా ఉంటామని, ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదుదారులకు భరోసా కల్పిస్తూ.. బాధితులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

హోటళ్లలో తనిఖీలు, జరిమానాలు



నేరేడుచర్ల రిలయన్స్ స్మార్ట్‌లో జరిమానా వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు



హుజూర్‌నగర్ : హోటల్‌లో మాంసాన్ని పరిశీలిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీలో సోమవారం మున్సిపల్ అధికారులు బేకరీలు, దుకాణాలు, హోటళ్లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పారిశుద్ధ్యం పాటించని యాజమానులకు జరిమానాలు విధించారు. మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు మేనేజర్ యాకుబ్ పాషా సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన యజమానులు ఒక్కొక్కరి నుంచి రూ.500 జరిమానాను విధించి వసూలు చేశారు. ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్స్‌పెక్టర్ షరీఫ్, పర్యావరణ ఇంజనీర్ ప్రవీణ్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పట్టణంలోని పలు హోటళ్లలో మున్సిపల్ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అప్పారావు హోటల్‌కి రూ.500, వసుంధర హోటల్, న్యూ అప్పారావు హోటళ్లకు రూ.200ల చొప్పున జరిమానా విధించినట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపారు. తనిఖీల్లో వార్డు ఆఫీసర్ అశోక్, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కోదాడలో స్నూకర్ పోటీలు ప్రారంభం

కోదాడరూరల్ : కోదాడలో స్నూకర్ పోటీలు ప్రారంభించడం అభినందనీయమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎండి.మహబూబ్‌జానీ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని శ్రీనివాస థియేటర్ ఎదురుగా మదార్ స్నూకర్ గేమింగ్ హబ్‌లో ఏర్పాటు చేసిన స్నూకర్ పోటీలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఒత్తిడి నుంచి బయటపడేందుకు ఇలాంటి క్రీడాపోటీలు దోహదపడతాయన్నారు. క్రీడలు సోదరభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ అనలిస్ట్ హరీష్, కాంగ్రెస్ నాయకులు వంటిపులి వెంకటేష్, పెండెం వెంకటేశ్వర్లు, స్వామినాయక్, మదార్, యూసఫ్, బాలేమియా పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న మహబూబ్‌జానీ

పశువులు అపహరణ.. రైతుల ఆందోళన

- పాలెఅన్నారంలో మేతకు వెళ్లి ఇళ్లకు తిరిగిరాని మూగజీవులు
- పలువురు రైతులకు చెందిన దాదాపు 60కిపైగా పశువులు మాయం
- కాపుకాసి కట్టేసి రాత్రివేళ లారీల్లో తరలిస్తున్న దొంగలు
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు

చిలుకూరు: మండలంలోని పాలెఅన్నారం గ్రామానికి చెందిన పశువులు అపహరణకు గురవుతుండడంతో బాధిత రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వేసవి కావడంతో రైతులు తమ పశువులను మేత కోసం పొలాల్లోకి వదులుతున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న గుర్తుతెలియని వ్యక్తులు కాపుకాసి వాటిని అపహరిస్తున్నారు. ఈ వ్యవహారం గత కొన్నిరోజులుగా గ్రామ శివారులోని ఇంజనీరింగ్ కళాశాల గల గుట్టల వద్ద పొలాల్లో కొనసాగుతోంది. గుట్టల్లో పశువులు పడుకునేలా ప్రత్యేక ప్రదేశాలను ఏర్పాటు చేసిన గుర్తుతెలియని వ్యక్తులు అవి మేత మేసుకుంటూ ఎండ సమయాల్లో అక్కడికే వెళ్లి సేదదీరుతున్నాయి. దీంతో వాటిని తాళ్లతో కట్టేస్తూ అపహరణకు పాల్పడుతున్నట్టు అక్కడ ఆనవాళ్లు కనిపించాయి. అయితే పశువులను అపహరించే ముఠాలో ఆరు నుంచి ఎనిమిది వ్యక్తులు ఉన్నట్టు తెలిసింది.



పాలెఅన్నారం శివారులో పొలాల వద్ద దొరికిన దొంగలు వదిలి వెళ్లిన తాళ్లు, బ్యాటరీలు (ఫైల్)

రాత్రికిరాత్రే లారీల్లో తరలింపు..

సాయంత్రం పూట కట్టేసిన పశువులను రాత్రి సమయాల్లోలారీల్లోకి ఎక్కించి వేరే ప్రాంతాలకు తరలించి అక్కడ సంతల్లో అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి సమయంలో కూడా పశువుల కళ్లలోకి బ్యాటరీ లైటింగ్ వేసి అవి ఎటూ కదలకుండా చేసి వాటిని కట్టిపడేసి లారీల్లో ఎక్కిస్తున్నారు. పశువుల దొంగతనం చేసేది ఒక ముఠా అయితే వాటిని వేరే వ్యక్తులు సంతల్లో అమ్ముతూ ఎవరికీ పట్టుపడకుండా జాగ్రత్త పడుతున్నారు. అయితే మూడు రోజుల క్రితం ఓ రైతు గేదెలు సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో తమ పొలం వద్దకు వెళ్లాడు. దీంతో ఒకచోట గేదెలను కట్టేసేందుకు తెచ్చిన తాళ్లు, బ్యాటరీలు కనిపించాయి. సదరు రైతు ఈ విషయాన్ని గ్రామస్తులకు తెలియజేశారు. దీంతో విషయం బయట పడడంతో ఆవులు, గేదెలు పోయిన బాధిత రైతులు చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నాలుగు గేదెలు పోయాయి

వేసవి కావడంతో మేత కోసం పశువులను పొలాల్లోకి వదులుతున్నాం. నాలుగు రోజుల నుంచి మా నాలుగు గేదెలు ఇంటికి రాలేదు. చాలా చోట్ల వెతికినా దొరకలేదు. మూడు రోజుల క్రితం గ్రామ శివారులోని ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు పశువులను దొంగతనం చేసినట్టు ఆనవాళ్లు బయటపడ్డాయి. దీనిపై చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. మాకు న్యాయం చేయాలి.

– రాంబాబు, పాలెఅన్నారం, చిలుకూరు మండలం

ఇప్పటి వరకు 60కిపైగా పశువుల అపహరణ

కాగా పాలెఅన్నారం గ్రామంలో 10 మందికిపైగా రైతులకు చెందిన దాదాపు 60పైగా పశువులు, గేదెలు అపహరణకు గురైనట్లుగా తెలిసింది. వీటి విలువ రూ.60 లక్షల వరకు ఉన్నట్లుగా బాధిత రైతులు తెలిపారు. పాలు ఇచ్చే గేదెలను దొంగతనానికి గురికావడంతో వాటి దూడలు పాలు లేక చనిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. పశువుల దొంగలను పట్టుకుని తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలు అవాస్తవం

మునగాల: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని, కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మునగాల మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి అన్నారు. మునగాలలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ దశలవారీగా పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

మునగాల మండలం జగన్నాథపురంలో పలువురు బీఆర్ఎస్, సీపీఎం నాయకులు ఆయా పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు జైపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందనర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన కె.రంజాన్, కోడి సింహాద్రి, వెంపటి ఉపేందర్, సీపీఎంకు చెందిన వెంపటి రాములు, వెంపటి ఎల్లయ్యలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, నలమాద మల్సూర్,కొమ్ము ఈదారావు, ఎల్లావుల ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తక్కెళ్లపాటి సాయి తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువాలు కప్పుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి